క్లుప్తంగా

కేసారం పంచాయతీ సెక్రటరీకి షోకాజ్ నోటీసు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట మండలం కేసారం గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్ ప్రదీప్‌కుమార్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మంగళవారం షోకాజు నోటీసు జారీచేసినట్లు డీపీఓ సురేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రేపు ఆలయ భూముల కౌలు బహిరంగ వేలం

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేటలోని శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయానికి చెందిన భూముల కౌలు బహిరంగ వేలం రెండేళ్ల కాల పరిమితికి ఈనెల 11న ఉదయం పదిన్నర గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆలయ భూములు సూర్యాపేట రెవెన్యూ శివారులోని సీతారామపురం పరిసరాల్లో సర్వే నంబర్ 587 లో 2-04, సర్వే నంబర్ 588 లో 0-33 (తరి) గుంటలు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు సెల్: 98494 74038 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

జూనియర్ లెక్చరర్‌గా రాజీవ్



పెన్‌పహాడ్ : మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గన్నా రాజీవ్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. సోమవారం వెలువడిన టీఎస్‌పీఎస్సీ జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంకు సాధించి అర్థశాస్త్ర లెక్చరర్‌గా ఎంపికైనట్లు మంగళవారం రాజీవ్ విలేకరులకు తెలిపారు.

ఎల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్లయ్య మృతిచెందాడు. మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది లింగయ్య, గోరుగంటి ఉషాశ్రీరాంకిషన్, ఉప్పుల పాపయ్య, బొల్లెద్దు నాగయ్య, కారింగుల ఏకస్వామి, గోరుగంటి మోహన్‌రావు, నూకబత్తిని జానయ్య, జటంగి గణేష్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా నాగరాజు



నాగారం : ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా నాగారానికి చెందిన కన్నెబోయిన నాగరాజు మంగళవారం నియమితులయ్యారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ చేతులమీదుగా మంగళవారం నాగరాజు నియమకపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్యయాదవ్, నాయకులు జాజుల వీరయ్య, ఎల్మకంటి సోమన్న, సాయికుమార్, వెంకట్ భిక్షం పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 60 నాటుకోళ్లు మృతి

మద్దిరాల : కుక్కల దాడిలో నాటుకోళ్లు మృతిచెందాయి. మద్దిరాల మండల కేంద్రానికి చెందిన భూతం కోమరయ్య తన వ్యవసాయ భూమి వద్ద షెడ్డు ఏర్పాటు చేసుకుని ఏడాదిగా నాటు కోళ్లను పెంచుతున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం సాయంత్రం కోళ్లను షెడ్డులోకి తోలి ఇంటికి వచ్చాడు. రాత్రి సమయంలో కుక్కలు దాడిచేయడంతో 60కోళ్లు మృతిచెందాయని బాధితుడు తెలిపాడు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్

అర్వపల్లి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోమటిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉల్లెందుల సైదులు, మాజీ సర్పంచ్ మద్ది పద్మ కోరారు. రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో మంగళవారం కోమటిపల్లి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సృజన, అంగన్‌వాడీ టీచర్ టి.శివరంజని పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థిని ఎస్‌కె.అస్లాతబసుం ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీ సీటు సాధించింది. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ విద్యార్థినిని ప్రిన్సిపాల్ కుంట రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, యాకమల్లు, రాజేందర్ పాల్గొన్నారు.

సాగు సాగేదెట్టా!



జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామ సమీపంలో సాగు చేయని వ్యవసాయ భూములు

- వాన జాడలేదు..ప్రాజెక్టుల్లో నీళ్లు లేవు
- వానాకాలం సాగుపై రైతులు సందిగ్ధం
- ఎస్సారెస్పీ రెండో దశ కింద తుంగతుర్తి నియోజకవర్గంలో లక్షా పదివేల ఎకరాల ఆయకట్టు
- గోదావరి జలాలు రాకపోతే పంటల సాగు కష్టమే

అర్వపల్లి: చినుకు జాడ లేదు.. అడుగంటిన ప్రాజెక్టులు. ఈ క్రమంలో సాగు సాగేదెట్టా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం సీజన్ మొదలై నెలరోజులు దాటింది. ఈ పాటికి రైతులు నార్లుపోసి పొలాలు దున్ని నాట్లు వేసే కార్యక్రమం ముమ్మరం కావాల్సి ఉంది. కానీ, ఇంతవరకు సరైన వర్షాలు కురవలేదు. ప్రధానంగా గోదావరి జలాలపైనే ఆధారపడి తుంగతుర్తి నియోజకవర్గ రైతులు పంటలు సాగుచేస్తున్నారు. ఎస్సారెస్పీ రెండో దశ కింద తుంగతుర్తి నియోజకవర్గంలో 1.10లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయి. ప్రస్తుతం ఎస్సారెస్పీ, ఎల్ఎండీ ప్రాజెక్టుల్లో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో వానాకాలం పంటల సాగుపై నియోజకవర్గ రైతులు తర్జనభర్జన పడుతున్నారు.

ఆందోళనలో అన్నదాతలు

నియోజకవర్గ రైతులు ఎస్సారెస్పీ నీటిపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఎగువ ప్రాజెక్టుల్లో ప్రస్తుతం నీళ్లు వదిలే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి తోడు ఇంతవరకు భారీ వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎలా సాగుచేసుకోవాలని రైతులు మదన పడుతున్నారు. చెరువులు, కుంటల్లో నీళ్లు అడుగంటాయి. బోర్లు, బావుల్లో నీళ్లు తగ్గిపోయాయి. నీటి కోసం రైతులు గ్రామాల్లో ఎక్కడికక్కడ బోర్లు వేస్తున్నారు. నీటి వసతి ఉన్న కొద్దిపాటి రైతులు మాత్రమే నార్లు పోసుకొని పొలాలు దున్నుకుంటున్నారు. మిగిలిన రైతులు తమ భూములను నీళ్ల లేక పడావుపెట్టారు.

గోదావరి జలాలపై ఆధారపడి సాగు



గోదావరి జలాలతో ప్రతి సీజన్‌లో తొమ్మిది ఎకరాలు సాగుచేస్తున్నా. నీళ్ల రెండు పంటలకు వదులుతుండటంతో ఏ ఇబ్బంది లేకుండా పంటలు పండుతున్నాయి. ఈసారి నీళ్ల లేక ఇంతవరకు పొలం దున్నలేదు. ఆ నీళ్లు వస్తేనే పంటలు సాగయ్యేది. ఇప్పటికే సీజన్ మొదలై నెల పది రోజులు కావస్తుంది. నీటి విడుదల విషయమై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలి.

– సాయిని యాగానందం, రైతు, అర్వపల్లి

ప్రాజెక్టులు నిండితేనే నీళ్లు



ఎస్సారెస్పీ, ఎల్ఎండీ ప్రాజెక్టులు నిండితేనే నీటిని వదిలే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టుల్లో నీళ్లు లేవు. వర్షాలు పడి ప్రాజెక్టులు నిండితేనే రెండవ దశకు నీళ్లు రానున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎస్సారెస్పీ, ఎల్ఎండీ ప్రాజెక్టుల్లో కూడా నీళ్లు లేవు. ఆ ప్రాజెక్టులు నిండితేనే నీటిని ఇస్తాం.

– సత్యనారాయణ, బయ్యన్నవాగు డీఈఈ

ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా కాల్వ సుజాత నియామకం పట్ల హర్షం



సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఆర్య వైశ్యులు

తుంగతుర్తి: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా కాల్వ సుజాత నియామకం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేలు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటిసారిగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఇక ఆర్యవైశ్యులకు విద్యా, వైద్యం, ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, ఈగల లక్ష్మయ్య, ఈగ నాగన్న, పొలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, సత్యనారాయణ, బండారు నాగన్న, తల్లాడ శ్రీను, తల్లాడ కేదారి, తల్లాడ భిక్షం, తల్లాడ శ్రీహరి, రాజు, సత్యనారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకే గుర్తింపు



బదిలీపై వెళ్తున్న లలితను సన్మానిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

తిరుమలగిరి : ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకే సమాజంలో గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వేల్పుల లలిత పదోన్నతిపై వెళుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, పద్మావతి, సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం



సింగారెడ్డిపాలెంలో మొక్కలు నాటుతున్న మండల ప్రత్యేక అధికారి రాములు

పెన్‌పహాడ్ : మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయీస్ జిల్లా అధికారి రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కోరారు. మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ రవి, ఎంపీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి అఖిల్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రత్యేక అధికారి, స్థానిక ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫణిగిరిలోని బౌద్ధక్షేత్రం వద్ద తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని, ప్రతిఒక్కరూ మొక్కల పెంపకాన్ని చేపట్టాలని కోరారు. అనంతరం ఎస్సారెస్పీ కాలువ కాలువ నుంచి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీహెచ్ వీరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ పి.పూలమ్మ పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ 'తుంగతుర్తి' కమిటీ చైర్మన్‌గా పరంజ్యోతి



తిరుమలగిరి : ఎన్నికలో పాల్గొన్న పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని మంగళవారం తిరుమలగిరిలో క్రీస్తు ప్రార్థనా మందిరంలో అధ్యక్షుడు మందుల బాబురావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా పరం జ్యోతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ చైర్మన్ స్వామిదాస్, గౌరవ సలహాదారులు అనోక్, పురుషోత్తం, ఉపాధ్యక్షుడు సుధీర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కన్వీనర్ ఆశీర్వాదం, సీమెన్, జయరాజ్, కార్యవర్గ సభ్యులు డానియల్, చార్లెస్, వెంకట్, పాస్, జోసఫ్, జాషువా, బాలునాయక్, రమేష్, రవి, ఇశ్రాయెల్, యేసుపాదం, బాలరాజు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరు



విద్యార్థి దినోత్సవంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

సూర్యాపేటటౌన్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వట్లకొండ వేణు అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాడు ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు అతిపెద్ద సంఘంగా అవతరించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వప్న, శిరీష, మానసశంకర్, వినయ్, సైదులు, సిద్దు, భరత్, శివ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం అదే పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ ప్రస్థానంలో బదిలీలు అనివార్యమని, నిబద్ధతకు పని చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పటికీ మరిచి పోలేరని తెలిపారు. కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు, స్వర్ణలత, ఆసిఫ్‌అలీ, రూన్సీరాణి, యాదగిరి, మున్వర్, ప్రభాకర్, సీతా, లింగయ్య, సంతోష్, బాలకిషన్, వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్తయ్య, రాజీవ్, స్వప్న పాల్గొన్నారు.



తాటిపాములలో సన్మానం పొందిన టీచర్లు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అర్వపల్లి: సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంచార్జి ఎంపీడీఓ, అర్వపల్లి గ్రామ ప్రత్యేక అధికారి డి.సందీప్‌కుమార్ కోరారు. మంగళవారం అర్వపల్లిలో వీధులను శుభ్రం చేయించే పనులను చేపట్టారు. వీధుల్లో మొలిచిన కంప, పిచ్చిచెట్లను తొలగించే పనులను చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, కార్మికులు నర్సయ్య, యల్లయ్య, శ్రీరాములు, లచ్చయ్య, రేణుక పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

నడిగూడెం : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కోదాడ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురంలో నిర్వహించిన చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ చట్టాలు, వ్యవసాయ భూములు న్యాయపరంగా ఎలా కాపాడుకోవాలో వివరించారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమామాలిని, ఎస్ఐ జి.అజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాది కొండా భీమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో ఘనంగా సీత్లా పండుగ



అర్వపల్లి : పడమటి తండాలో ఆలయం వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు



తుంగతుర్తి : సూర్యాతండాలో సీత్లా పండుగలో పాల్గొన్న గిరిజనులు

- ఏడుగురు దేవతల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు
- సల్లంగ చూడాలని మొక్కుల చెల్లింపు
- సంప్రదాయ నృత్యాలతో వేడుక జరుపుకున్న గిరిజనులు



తిరుమలగిరి : ఈదులపర్రె తండాలో ఆలయం వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు

అర్వపల్లి: సీత్లా భవాని పండుగను మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని వివిధ తండాల్లో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో ఈ పండుగను గిరిజనులు వైభవంగా చేసుకుంటారు. మండల పరిధిలోని తూర్పుతండా, పడమటితండా, సూర్యనాయక్‌తండాల్లో సీత్లా భవాని దేవత ఆలయాల వద్ద తమ సాంప్రదాయం ప్రకారం వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసి గొర్రెలు, మేకలు, కోళ్లను బలి ఇచ్చారు. నవధాన్యాలను ఉడక బెట్టి బెల్లంతో చేసిన నైవేద్యాన్ని అమ్మవార్లకు సమర్పించారు. అలాగే పశువులు, జీవాలను ధాన్యాలపై నుంచి దాటించారు. ఆయా కార్యక్రమాల్లో సూర్యనాయక్ తండ మాజీ సర్పంచ్ లూనావత్ స్వాతిరవీందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సుజాతసంజీవ్ నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈదులపర్రెతండాలో..

తిరుమలగిరి : బంజారాల ఆరాధ్య దైవమైన సీత్లా పండుగను మంగళవారం ఈదులపర్రె తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భూక్యాపరదేశి నాయక్, జహిందర్, గణేష్, భోజ్యానాయక్, మాతృనాయక్, వినోద్ పాల్గొన్నారు.

సూర్యాతండాలో..

తుంగతుర్తి: మండల పరిధిలోని సూర్యాతండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. గిరిజనులు తండా శివారులోకి వెళ్లి సప్తమాతృకలైన (ఏడుగురు దేవతలు)లను ప్రతిష్టించి నైవేద్యం సమర్పించి, పూజలు నిర్వహించారు. పశువులను రోగాల నుంచి ఏడుగురు దేవతలు కాపాడుతారని గిరిజనుల నమ్మకం ఈ పండుగ ప్రత్యేకత గిరిజనులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాకునాయక్, లకావత్ రెడ్యానాయక్, భిక్షం, యాదగిరి, శ్రీను, రమేష్, రాందన్, యాదగిరి, రవి, సక్రు, రాము, బుజ్జి, సోనా, జమ్మ, సరోజ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) మండలంలో..

ఆత్మకూర్(ఎస్) : వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ గిరిజనులు నిర్వహించే సీత్లా పండుగ (దాటుడు పండుగ) మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆయా తండాల్లోని గిరిజనులు గంపలు, బోనాలతో గ్రామ శివారులోని సీత్లాదేవి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం సమర్పించి, బలిహరణం చేశారు. ఈ సందర్భంగా మహిళలు గిరిజన సాంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ సీత్లాదేవికి పూజలు చేశారు.

లాల్‌సింగ్ తండాలో..

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లాల్‌సింగ్ తండాలో గిరిజన సాంప్రదాయ సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు సీత్లా భవాని అమ్మవారుల దగ్గర గిరిజనుల సాంప్రదాయ ప్రకారం ప్రతి ఇంటి నుంచి గుగ్గిళ్లు ఎండుమిర్చి ఉల్లిగడ్డలు ఇతర పూజా సామగ్రి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భూక్య మంగమ్మ, భూక్య హర్యానాయక్, భూక్య సందీప్, జయంతి, లాల్, వేణు, అజ్మీరా, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన్‌కల్‌లో..

నూతనకల్ : మండల పరిధిలోని వివిధ తండాల్లో గిరిజనులు మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా తండాల్లోని గిరిజన పెద్దలు తండా పొలిమేర కూడళ్ల వద్ద సీత్లా భవాని ప్రతిష్ఠించారు. పురుషులంతా డప్పువాయిద్యాలు వాయిస్తూ కోళ్లు, మేకలతో మహిళలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆయా తండాలకు చెందిన గిరిజనలు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : బోర్యతండాలో సీత్లా వేడుకల్లో గిరిజనులు



పెన్‌పహాడ్ : ఆలయం వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు



నూతన్‌కల్ : బక్యహేమ్లాతండాలో సీత్లా వేడుకలో పాల్గొన్న గిరిజనులు

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, వాణిజ్య సెల్ నాయకులు రాపాక సోమేష్, ఎం.డి.ఖలీల్ పాల్గొన్నారు.

సంత వేలం వాయిదా

తిరుమలగిరి : తిరుమలగిరి సంత వేలం మంగళవారం వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి తైబజార్, మేకల, గొర్రెల సంత బహిరంగ వేలం పాట మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రానందున సంత వేలాన్ని 19 తేదీకి వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తెలిపారు.

అర్హులకు సన్న బియ్యం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్

భానుపురి (సూర్యాపేట) : అర్హులైన పేదలందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇవ్వాలని సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసరాలు సరఫరా చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో రేషన్ బియ్యం దందా చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, మామిడి సుందరయ్య, పిట్టల రాణి, శశిరేఖ, జయమ్మ, కప్పల సత్యం పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడు మృతి



ఆత్మకూర్(ఎస్) : మల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్): మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, సాయుధ రైతాంగ పోరాట యోధుడు మోరపాక మల్లయ్య (98) మంగళవారం అనా రోగ్యంతో మృతిచెందాడు. మల్లయ్య మృతదేహానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లయ్య మృతికి గ్రామానికి చెందిన రాచకొండ సైదులు, గుండు అబ్బయ్య, లింగయ్య, రంగు పూలమ్మ, గుండు బుచ్చమ్మ, పెద్దబ్బయ్య, భిక్షం సంతాపం తెలిపారు.

ఏర్పుల అవిలయ్య మృతికి నివాళి

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు ఏర్పుల అవిలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భౌతికకాయాన్ని పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, పోలేబోయిన కిరణ్, సంపెట కాశయ్య, తడకమళ్ల సంజీవ, బయ్యం లింగయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, గాడుదల శ్రీను, పల్లెర్ల సోమన్న, అంకిరెడ్డి సైదులు పాల్గొన్నారు.